## ప్రైవేట్ ఉద్యోగస్తుల మండల అధ్యక్షునిగా నియామకం



**పెన్‌పహాడ్, ఏప్రిల్10(మనం న్యూస్):** తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం టీపీయుఎస్ మండల అధ్యక్షుడిగా దూపహాడ్ గ్రామానికి చెందిన బిట్టు హరీష్‌ను నియమిస్తూ ఆసంఘం జిల్లా అధ్యక్షుడు గుండు రాంబాబుగౌడ్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈసందర్బంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన హరీష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షునికి మరియు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆగ్రోస్ ప్రొప్రైటర్స్ చెన్ను సుదర్శన్‌రెడ్డి, జడ అభినవ్, లక్ష్మినారాయణ, సంఘం సభ్యులు బీంపల్లి ప్రవీణ్, ఒగ్గు కిరణ్, బొలిశెట్టి వీరబాబు, శివ, శంకరయ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించండి



**తిరుమలగిరి, ఏప్రిల్ 10 (మనం న్యూస్):** సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని తహసిల్దార్ రమణారెడ్డి చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని సమైక్య కార్యాలయంలో నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర నిర్వాహకులు రైతులు ధాన్యాన్ని తీసుకరాగానే వారి పేర్లను వరుస క్రమంలో నమోదు చేస్తూ పట్టాదారు పాస్ బుక్ నెంబర్ కూడా రికార్డ్ చేయాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు నిర్వాహకులు ఇలాంటి అవకతవకల పాల్పడిన వారిపైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏపీఎం సైదయ్య, సీసీలు యాదయ్య, విజయలక్ష్మి, పీఎసీఎస్, సీఈఓఎస్ కొనుగొలు కమిటీ సభ్యులు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## గౌడుకొండ్లలో నేడు బలగం సినిమా ప్రదర్శన

**చింతపల్లి ఏప్రియల్ 10(మనం న్యూస్):** చింతపల్లి మండలం గౌడుకొండ్ల గ్రామంలోని రచ్చబండ సమీపంలో మాల్ మార్కెట్ డైరెక్టర్ బాదేపల్లి శ్రీదేవి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో బలగం(సీనిమా)ను ప్రదర్శిస్తున్నట్లు సోమవారం విలేకర్లతో తెలిపారు. సీనిమా చూడటం వల్ల గ్రామాభివృద్ధి, కుటుంబ నేపథ్యంతో కూడుకున్న సారంశం..ప్రతిఒక్కరూ సీనిమాను తిలకంచాలన్నారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్తు నియంత్రిక

### ....నియంత్రికకు రక్షణ గోడలు కరవు....

### .భయం గుప్పిట్లో స్థానికులు



**చింతపల్లి ఏప్రియల్ 10(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్) ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారింది. నియంత్రికకు ఎలాంటి రక్షణగోడలు.....ప్రమాద నివారణకు సంబంధించి ఎలాంటి బోర్డు ఏర్పాటు చేయలేదు. ఈ ఆస్పత్రికి నిత్యం 100–150మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. వైద్య సిబ్బంది....రోగులు నిత్యం ఆస్పత్రికీ వస్తూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకోని గమ్యం గడపాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఈ విషయాన్ని భాజపా మండల కార్యదర్శి పోలగోని బాల్‌రాజ్ తన చరవాణీ ద్వారా సోషల్‌మీడియాకు అందజేశారు. విద్యుత్తు అధికారులు నిర్లక్ష్యం వీడినియంత్రికు తగిన రక్షణ గోడ ఏర్పాటు చేసి సమస్య పరిష్కారించాలని స్థానికులు కోరుతున్నారు.

# ముగిసిన తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు

### – వైభవంగా ఉత్సవమూర్తులకు పవలింపు సేవ



**హుజూర్‌నగర్,ఏప్రిల్10,మనంన్యూస్:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసిన ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో జరుగుతున్న తిరుకల్యాణోత్సవ బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిసాయి. చివరిరోజు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, అలంకరణలు, సుప్రభాతసేవ, రుక్మినిసత్యబామ గోదాదేవి సమేత వరాహ శ్రీ వేణుగోపాలస్వామి, రాజ్యలక్ష్మీ నరిసింహస్వామి ఉత్సవమూర్తులకు స్నాపణము, అష్టోత్తర శతగటాభిషేకాలు, అరగింపు, తీర్థప్రసాద వినియోగాలు వేధపండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. దేవాలయ స్థానచార్యుల సంగీత విద్వాంసుల చే నిర్వహించిన భక్తగాన కచేరి, పండిత సన్మానం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎంపీ. లక్ష్మణ్‌రావు, అభివద్ది కమిటీ అధ్యక్షులు గండు సైదులు, ధర్మకర్తలు బండ్ల పవన్‌కుమార్, ఆకుల గుర్వయ్య, గువ్వల రామకష్ణ, పార్థనబోయిన మట్టపల్లి, సురభి కుషేలు, నందిగామ అంజమ్మ, అర్చకులు ముడుంబై శ్రీనివాసచార్యులు, సింగరాచార్యులు, అనంతచార్యులు, సప్తగిరిచార్యులు, మధుసుధనాచార్యులు, హరిష్ కుమారచార్యులు, మనోహరచార్యులు, ఆలయసిబ్బంది గోవిందరెడ్డి, యరగాని రమేష్, కిరణ్, ఉపేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామి రథోత్సవ వేడుకలు

### .....జై లక్ష్మీ నరసింహా స్వామికీ జై నామస్మరణతో మర్మోగిన మధనాపురం




**చింతపల్లి ఏప్రియల్ 10(మనం న్యూస్):** చింతపల్లి మండలం మధనాపురం గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయంలో సోమవారం భక్తులు అత్యంత వైభవంగా రథోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ మేరకు ఆలయప్రాంగణంలో స్వస్తీపుణ్యావాచనం, గణపతి ప్రార్థన, క్షేత్రపాలక పూజ, రథాంగ హోమం, కుంభబలి, కార్యక్రమాలు వేద బ్రాృణుల మంత్రాలచే జరిపారు. ఈ వేడుకలు చూడటానికి మధనాపురం, కుల్‌కులపల్లి, వెంకటేశ్వరనగర్(మాల), గౌడుకొండ్ల, పోలేపల్లిరాంనగర్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్, సంగారెడ్డి, సాగర్, మాచర్ల, తదితర జిల్లాలోని గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలోదేవస్థాన పాలక మండలి ఛైర్మన్ గండికోట శ్రీనివాస్, గ్రామ సర్పంచి ఉడుత అఖల, బీఆర్ఎస్ జిల్లా నాయకులుఉడుత అక్రంయాదవ్, చింతకుంట్ల విజయ్, ఆలయ ప్రధానార్చుకులు మురుకుంట్ల వెంకట సుబ్బయ్యశర్మ,శ్రీనివాస్ శర్మ, ధర్మకర్తలు మొగుతాల బుచ్చమ్మ, మాదరగోని యాదయ్య, కాసాని జంగయ్య, పగడాల లింగయ్య,కార్యనిర్వహణాధికారి జయరామయ్య, యోగానంద్, వెంకటలక్ష్మీ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 11 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

### ......చింతపల్లి ఎస్సై బాలకృష్ణ ఆధ్వర్యంలో హైవేపై తనిఖీలు

**చింతపల్లి ఏప్రియల్ 10(మనం న్యూస్):** పోలీసుల తనిఖీల్లో 11 క్వింటాళ్ల రేషన్ బియ్యం సోమవారం స్వాధీనంచేసుకున్నారు. చింతపల్లి ఎస్సై బాలకృష్ణ తెలిపిన కథనం ప్రకారం.......నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలంకొండా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన నీలా ప్రదీఫ్ కుమార్ మహీంద్రా ట్రాలీ ఆటో టీఎస్ 05 యూసీ 7813 గలవాహనంలో హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు హైవేపై దాడులు నిర్వహిస్తుండగా హోమంతాలపల్లి గ్రామశివారులో వాహనంలో 11 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రదీఫ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు. హైవేపై నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వ్యాపారాలు చేస్తే ఎంతటి వారిపైనైనా చట్ట పరమైన చర్యలు తీసుకోని పీడీయాక్టు కేసు నమోదు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## భాజపాకు రాజీనామా



**చింతపల్లి ఏప్రియల్ 10(మనం న్యూస్):** భాజపాకు, పదవికీ రాజీనామా చేస్తున్నట్లు భాజపా జిల్లా అధికార ప్రతినిధి అండేకార్ వెంకటేష్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. కేంద్ర సహాయ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరి చురుకుగా పాల్గొనడం జరిగిందన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల భాజపాకు రాజీనామా చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు భాజపాజిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డికీ లిఖిత పూర్వకంగా రాజీనామా పత్రాన్ని రాసి పంపించారు. రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్ నమ్మకంతో పార్టీలో చేరడంతో పాటు జిల్లా అధికారి ప్రతినిధిగా బాధ్యతలు తీసుకోని చిత్తశుద్ధితో పని చేశామన్నారు. త్వరలోనే భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తానని విలేకర్లతో స్పష్టం చేశారు.

## బడులలో నమోదు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారి యాదయ్య, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా లేబర్ ఆఫీసర్ సయ్యద్ వాయిజుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు నాగిరెడ్డి, భాస్కర్రెడ్డి, జిల్లా బాల రక్షక అధికారి సైదులు, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

## వీడిన మహిళ హత్య కేసు..

(మొదటి పేజీ తరువాయి)

10వేలతో పల్సర్ బైక్‌కు అధనపు పిట్టింగులు చేయించుకున్నారని తెలిపారు. అంతేకాకుండా రూ. 10వేలతో కొత్త దుస్తులు తీసుకుని, రూ. 7వేలతో తన స్నేహితులతో కలిసి మందు పార్టీని చేసుకున్నట్లు నిందితుడు విజయ్ అంగీకరించాడని పేర్కొన్నారు. ఇద్దరు విఆర్ఎల సమక్షంలో నేరస్తుల ఒప్పుకోలును స్వాధిన పంచనామ రాయడం అయ్యిందన్నారు. దొంగలించిన సోత్తు మొత్తం, కొనుగోలు చేసిన పల్సర్ బైక్ రసీదు, బంగారు అభరణాల తాకట్టు రసీదులను, రూ. 145000 లను రీకవరి చేసినట్లు తెలిపారు. నిందితులు ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. కేసును చేధించడంలో డీఎస్పీ నాగభూషణం, సిఐ సోమ్ నారాయణ సింగ్, ఎస్సై యాదవేందర్, హెడ్ కానిస్టేబుల్, హోం గార్డులను ఎస్పీ అభినందించి రివార్డును అందజేశారు.

## ప్రజావాణికి 10 పిర్యాధులు

ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పది పిర్యాధులు బాధితుల నుండి అందాయని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ప్రతి పిర్యాధు దారునితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులకు సత్వరమే సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలను జరీ చేశారు.